క్లుప్తంగా

బీఎన్ పేరు పెట్టాలి

అర్వపల్లి : ఎస్సారెస్పీ రెండోదశకు మాజీ ఎంపీ భీమిరెడ్డి నర్సింహారెడ్డి పేరుపెట్టాలని వామ పక్ష పార్టీల నాయకులు శుక్రవారం అర్వపల్లిలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే ఈ విషయమై తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. పూలే-అంబేడ్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ పార్టీల నాయకులు కొత్తగట్టు మల్లయ్య, కొలిశెట్టి యాదగిరిరావు, తాటికొండ సీతయ్య, వరికుప్పల వెంకన్న, చేను శ్రీనివాస్, సుందర్ రావు, ఉప్పు సత్యనారాయణ, ప్రభాకర్, వజ్జె శ్రీనివాస్, వెంకన్న, యాదగిరి, నర్సయ్య, భద్రయ్య, వెంకన్న, లింగమల్లు, జానయ్య, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న వికాస తరంగిణి శాఖ సభ్యులు, డాక్టర్ రామ్మూర్తి యాదవ్

సూర్యాపేట : దీపావళి రోజు శ్రీచినజీయర్ స్వామి పుట్టినరోజును పురస్కరించుకొని సూర్యాపేట వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో పేదలకు శుక్రవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఉండ్రుగొండ గిరిదుర్గం అభివృద్ధి చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు మురళీధరాచార్యులు, ఊర గాయత్రి, డాక్టర్ ప్రశాంతి, వికాస తరంగిణి భక్తులు బజ్జూరి కృష్ణయ్య, గజ్జల రవీందర్, మంజుల, జ్ఞానకుమారి, అరుణ, పద్మ, సుభాషిని, కవిత, ఉమా, జ్యోతి, శోభ, వల్లీకుమారి, సుమాల ఉపేంద్ర పాల్గొన్నారు.

మానవ అక్రమ రవాణా నిర్మూలన అందరి బాధ్యత

చివ్వెంల : మానవ అక్రమ రవాణా నిర్మూలన మన అందరి బాధ్యత అని ప్రజ్వల ఎన్జీఓ రిసోర్స్ పర్సన్లు భుపాల్, అనిల్ కుమార్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం కుడకుడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు మానవ అక్రమ రవాణా నిర్మూలన – పిల్లల సంరక్షణపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. భాగంగా నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి కళారాణి, తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద శక్తులను అరికట్టాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

సూర్యాపేట : మతోన్మాద సిద్ధాంతాలతో దేశంలోని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ శక్తులను అరికట్టాలని సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, అసెంబ్లీ అధ్యక్షుడు జావేద్ బేగ్ అన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండు వద్ద శుక్రవారం నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సాయి, శబరి, చెరుకు రాము, రుద్రంగి రవి, సాజిద్, కోడి శివ, జాంగిర్, మల్లెపాక అనిల్, నవీన్, సమీర్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



అర్వపల్లి : తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్



సూర్యాపేట : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

- ఎమ్మెల్యే మందుల సామేల్

అర్వపల్లి : రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే సామేల్ అన్నారు. శుక్రవారం రామన్నగూడెంలో పీఏసీఎస్, తిమ్మాపురంలో ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను, అలాగే తిమ్మాపురంలో రూ.70 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇందుర్తి వెంకట్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, వేల్పుల రమేష్, బైరబోయిన సైదులు, బొడ్డు స్వప్న, సీఈఓలు ఎం.రామస్వామి, వి.సత్యనారాయణ, ఏపీఎం రాంబాబు, సీసీలు గిరిసాయిరాం, నాగార్జున, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామంలో ఐకేపీ కేంద్రం ఏర్పాటు

సూర్యాపేట : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఐకేపీ కేంద్రాలు ఏర్పాటు చేస్తోందని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డు గాంధీ నగర్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొలుగోలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, దండు మైసమ్మ అలయం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, చింతమల్ల రమేష్, సాయి నేత, ఉగ్గం బుచ్చి రాములు, పీఏసీఎస్ సూర్యాపేట క్లస్టర్ ఆఫీసర్ ఆనంద్, సెక్రటరీ శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వీరయ్య, వెంకటేష్, నవకాంత్, నాగరాజు, వెంకన్న, బక్కయ్య, ఏఈఓ స్వాతి, రైతులు నారాయణ, బానోతు నాగు, రవీందర్, భిక్షం, కోట్యా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

సూర్యాపేట మండల పరిధిలోని పిల్లలమర్రిలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, డీఎంసీ వసంత్ కుమార్, టీఎంసీ శ్వేత, ఐకేపీ అధ్యక్షులు కమ్మశెట్టి సాయమ్మ, ఆర్పీ కొట్ల మంజుల, కొట్ల సైదులు, కొట్ల బుచ్చమ్మ, మామిండ్ల ఎల్లమ్మ, కమిటీ సభ్యులు బట్టు లక్ష్మి, రాచకొండ హేమలత, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తిరుమలగిరి ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ కోరారు. శుక్రవారం తిరుమలగిరి, వెలిశాల, బండ్లపల్లి గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిప్రసాద్, ఆర్ఐ సుజిత్‌రెడ్డి, డైరెక్టర్లు వేణు రావు, రవీందర్, సోమనర్సయ్య, అంజయ్య, వెంకటకృష్ణారెడ్డి, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

తుంగతుర్తి : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలుగుపల్లి, తుంగతుర్తి సొసైటీ, దేవునిగుట్ట తండా, వెంపటి, గొట్టిపర్తి, మంచ తండా, బండరామారం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ దయానందం, ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం అశోక్, సీసీ రామయ్య, ఏఈఓలు జోత్స్న, హిమబిందు, మాజీ ఎంపీటీసీలు కేతిరెడ్డి లత, విజయ్ కుమార్ రెడ్డి, సోమ్లు నాయక్, మార్కెట్ డైరెక్టర్ సగ్గం నర్సయ్య, సొసైటీ సీఈఓ యాదగిరి, సొసైటీ డైరెక్టర్లు, ఆయా గ్రామాల ఐకేపీ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొందాలని తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎల్సోజు చామంతినరేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఈటూరు, ఫణిగిరి, మామిడిపల్లి, పస్తాల గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్ శర్మ, ఎంపీడీఓ మారయ్య, ఏఓ కృష్ణకాంత్, ఏపీఎం వెంకన్న, సీసీ సత్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు పానుగంటి నర్సింహారెడ్డి, నాతి వీరమల్లు, కన్నెబోయిన వెంకటభిక్షం, గంట సోమిరెడ్డి, అంబటి శ్రీను, కన్నెబోయిన యాదగిరి, లింగయ్య, ఐకేపీ నిర్వాహకులు పానుగంటి కరుణ, షర్మిల, జలాల్, నాగయ్య, ఉమ, శ్రీలత, నర్సయ్య, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

ప్రతిగింజనూ ప్రభుత్వమే కొంటుంది

మద్దిరాల : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. శుక్రవారం రెడ్డిగూడెం, రామచంద్రపురం, కుంటపల్లి, కుక్కడం, గుమ్మడవెల్లి, మద్దిరాల ఎంఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఓ అనిషారూహి, ఏపీఎం శ్రీనివాస్, నాయకులు గుండ్ల వెంకన్న, మోడెం వెంకన్న, వల్లపు రమేష్, ఎల్లు అశోక్, ఉపేందర్, తీగల వెంకన్న, తిరుమలేష్, రఘుపతి, మద్దెల భిక్షపతి, మద్దెల రాములు, దగ్గుల మల్లయ్య, కోడి శ్రీశైలం, పొన్నం శ్రీనివాస్, పొన్నం వెంకన్న, కోడి లింగయ్య, గుండ్ల ఉపేందర్, వెంకటేష్, రైతులు, వీబీకేలు, తదితరులు పాల్గొన్నారు.



తుంగతుర్తి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి



నాగారం : ఈటూరులో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ చామంతి



మద్దిరాల : గుమ్మడవెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ముక్కాల అవిలమల్లు

పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత

- మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి



చెత్త ఎత్తిపోస్తున్న కమిషనర్ హనుమంతరెడ్డి

సూర్యాపేట అర్బన్ : పర్యావరణ పరిశుభ్రత అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 21వ వార్డులో నిర్వహించిన శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. మున్సిపాలిటీ సిబ్బందితో కలిసి ఆయన వార్డులోని జీవీపీ ప్రాంతాన్ని శుభ్రపరిచారు. పరిశుభ్రమైన పరిసరాలే ఆరోగ్యానికి మూలమని, ప్రతి పౌరుడు వారంలో కనీసం ఒక గంట సమయాన్ని శ్రమదానానికి కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఏఈ తిరుమలయ్య, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, టీఎంసీ శ్వేత, గంపల స్వాతి, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రధాన న్యాయమూర్తిపై దాడి అప్రజాస్వామికం



సూర్యాపేట : నిరసన తెలుపుతున్న నాయకులు



ఆత్మకూర్(ఎస్) : వినతిపత్రం ఇస్తున్న నాయకులు



నాగారం : ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిరసన..

సూర్యాపేట : భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి అప్రజాస్వామిక చర్య అని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు యాతాకుల రాజన్న మాదిగ అన్నారు. శుక్రవారం సూర్యాపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల జెండాలతో నిరసన తెలిపి మాట్లాడారు. ఈ దాడి సమస్త భారతీయులను దిగ్భ్రాంతికి గురి చేసిందని అన్నారు. దాడికి పాల్పడిన వ్యక్తి మీద తక్షణమే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే దాడికి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలి కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు, మంద భిక్షం మాదిగ, వల్దాస్ జాని మాదిగ, చెరుకు వెంకటయ్య మాదిగ, మొండికత్తి గోపీచంద్, మొండికత్తి మనోజ్, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : సుప్రీం కోర్టు సీజేఐపై దాడి చేసిన వ్యక్తిపై దేశ ద్రోహం కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కందుకూరి శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం తహసీల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరి లక్ష్మయ్య, శ్రీనివాస్, పరశురాములు, శ్రీను పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల ఆధ్వర్యంలో నిరసన తెలిపి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి తిప్పర్తి గంగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మిరియాల చిన్ని మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు ఎడవల్లి కార్తీక్ మాదిగ, మొలకలపల్లి వెంకన్న మాదిగ, శేషు మాదిగ, మనోజ్ మాదిగ, కళింగ రెడ్డి, రాము, వెంకన్న, చంద్రయ్య, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై దాడిని నిరసిస్తూ శుక్రవారం నాగారం బంగ్లాలో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్, ఎంఎస్ఎఫ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదుల యాదగిరి, వంగాల వెంకటేష్, చిప్పలపల్లి నర్సయ్య, పేరాల గోపి, వంగూరి బాలరాజు, పేరాల వెంకటేష్, మల్లేపాక సుధాకర్, సముద్ర, పాల్వాయి మల్లేష్, సోమయ్య, నరాల నరేష్ పాల్గొన్నారు.

నెరవేరుతున్న పేదల సొంతింటి కల

సూర్యాపేట : ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల సాకారం అవుతోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట పట్టణం 4వ వార్డు దుబ్బ తండాలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్లను నిర్మించుకోవాలని అన్నారు. ఇళ్ల కోసం దళారులను ఆశ్రయించి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో పీసీసీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, 4వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నాగు నాయక్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, సాయి నేత, కృష్ణ, మంగ్త, వెంకన్న, ఉపేందర్, చాంప్ల నాయక్, లింగారెడ్డి, చారి, వాల్య నాయక్, తులసి, లింగమంతు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు సమర్థంగా నిర్వహించాలి

- ఆర్డీఓ వేణుమాధవరావు



మాట్లాడుతున్న ఆర్డీఓ వేణుమాధవరావు

ఆత్మకూర్ (ఎస్) : ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను అన్ని శాఖలు సమన్వయంతో సమర్థంగా నిర్వహించాలని ఆర్డీఓ వేణుమాధవరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, మహిళ సంఘాలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యానికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు ప్రభుత్వ ఆదేశాలను పాటించి ఆరబెట్టిన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమీన్ సింగ్, ఎంపీడీఓ హసీం, వ్యవసాయ అధికారిని దివ్య, ఏపీఎం రాము పాల్గొన్నారు.

సాక్షి ఎడిటర్‌పై అక్రమ కేసులు ఎత్తివేయాలి



సూర్యాపేట : నిరసన తెలుపుతున్న జర్నలిస్టు, ప్రజా సంఘాల నాయకులు



తుంగతుర్తి : తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన..

సూర్యాపేట : సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డి, విలేకరులపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వివిధ జర్నలిస్టు సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఏపీలో నకిలీ మద్యం కుంభకోణాన్ని వరుస కథనాలతో బయటపెట్టిన సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనంజయ రెడ్డి, కొంత మంది సాక్షి విలేకరులపై ఏపీ పోలీసుల కక్ష సాధింపు చర్యలను వ్యతిరేకిస్తూ శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్యభవన్ సెంటర్‌లో నిరసన తెలిపి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తక్షణమే ఎడిటర్ ధనంజయ రెడ్డిపై అక్రమ కేసులు ఎత్తివేసి, పత్రిక స్వేచ్ఛను కాపాడాలన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్న పత్రికలపై తప్పుడు కేసులు పెడితే గతంలో ఎన్నో ప్రభుత్వాలు కూలిపోయాయని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి సాక్షి దినపత్రికపై కక్షపూరితంగా వ్యవహరిస్తోందన్నారు. హైదరాబాద్‌లో ఎడిటర్ చాంబర్‌లోకి సోదాల పేరుతో ఏపీ పోలీసులు ప్రవేశించి హల్‌చల్ చేయడం పత్రికా స్వేచ్ఛను హరించడమేనన్నారు. హైకోర్టు సుమోటోగా కేసు నమోదు చేసి, భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు, ప్రజాసంఘాల నాయకులు వజ్జె వీరయ్య యాదవ్, ఐతగాని రాంబాబుగౌడ్, బంటు కృష్ణ, కందుకూరి యాదగిరి, బుక్క రాంబాబు, పెద్దింటి శ్యామ్‌సుందర్‌రెడ్డి, మట్టిపల్లి సైదులు, బొమ్మిడి లక్ష్మీనారాయణ, యాతాకుల రాజయ్య మదిగ, చింతలపాటి చిన శ్రీరాములు, ఎర్ర అఖిల్, నరసింహారావు, లచ్చయ్య, పక్కీరు సైదిరెడ్డి, వల్లబట్ల రవి, ఎరుకుల సైదులు, బొడ్డు నాగరాజు, వేములకొండ జానయ్య, అనమాల యాకయ్య, తండు వెంకన్నగౌడ్, జలగం మల్లేష్, తండు సైదులుగౌడ్, మాదగాని వేణు, జలగం మధు, చెవగాని నాగరాజు, రెబ్బ విజయ్, గునగంటి అంజి, రషీద్, శరత్, కొండ శ్రీను, వాసా శేఖర్, ప్రసాద్, బాలు, శంకర్ పాల్గొన్నారు.



పత్రికా స్వేచ్ఛను హరించడం సిగ్గుమాలిన చర్య



కోట గోపి

సూర్యాపేట అర్బన్ : పత్రికా స్వేచ్ఛను హరించడం సిగ్గుమాలిన చర్య అని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి అన్నారు. సాక్షి ఎడిటర్‌కు నోటీసులు ఇవ్వడాన్ని ఖండిస్తూ శుక్రవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ మూలంగానే ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను తెలుపుతున్న పత్రికల గొంతు నొక్కడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న అవినీతి, అక్రమాలను గుర్తు చేసే సందర్భంలో వాటిని స్వీకరించి తమ తప్పులను సరి చేసుకోవాలే తప్ప తప్పులను ఎత్తి చూపిన పత్రికలపై కేసులు బనాయించడం, నిర్బంధాలు ప్రయోగించడం సరికాదని అన్నారు. కూటమి ప్రభుత్వం సాక్షి పత్రికపై కక్షగట్టి అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని డిమాండ్ చేశారు.

తుంగతుర్తి : ఏపీ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను హరిస్తోందని టీయూడబ్ల్యూజే కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ అన్నారు. సాక్షి ఎడిటర్ ధనంజయ రెడ్డిపై కేసును నిరసిస్తూ శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ యాదగిరికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సంధానకర్తగా ఉన్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టడం సమంజసం కాదని అన్నారు. అవినీతి, అక్రమాలను ప్రజలకు తెలియజేస్తున్న జర్నలిస్టులపై తప్పుడు కేసులు నమోదు చేసి మానసిక ఒత్తిడికి గురి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సాక్షి ఎడిటర్‌పై పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, పెద్దబోయిన అజయ్, గోపగాని రమేష్, శ్రీనివాస్, వెంకన్న, వెంకటేశ్వర్లు, బబ్బి సింగ్, నాగమల్లు, విలేకరులు సుధీర్, వీరమల్లు, యాదగిరి, రాజేంద్రప్రసాద్, మధుకర్, భాష, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యం తగదు



మద్దిరాల : మాట్లాడుతున్న ముక్కాల అవిలమల్లు



పెన్‌పహాడ్: మాట్లాడుతున్న నెమ్మాది వెంకటేశ్వర్లు

సూర్యాపేట అర్బన్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యం తగదని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో సీపీఎం, న్యూ డెమోక్రసీ, తెలంగాణ జన సమితి, బీసీ సంఘాలు, ఎమ్మార్పీఎస్, మాల మహానాడు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం జరిగే బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ధర్మార్జున్, డేవిడ్ కుమార్, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చింతలపాటి చిన్న శ్రీరాములు, సత్యనారాయణ పిల్లే, తలమల్ల హసేన్, యాతాకుల రాజయ్య, భద్రయ్య, చెరుకు ఏకలక్ష్మి, చలమల్ల నరసింహ, ధనియాకుల శ్రీకాంత్, జె.నరసింహారావు, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మద్దెల జ్యోతి, షేక్ జహంగీర్, వీరబోయిన లింగయ్య, చిన్నపంగా నరసయ్య, నారబోయిన వెంకట్, కునుకుంట్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

బంద్‌కు ఎంజీయూ టీపీడీఎంఏ మద్దతు

సూర్యాపేటటౌన్ : బీసీ సంఘాల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే బంద్‌కు మద్దతు ప్రకటిస్తున్నట్లు మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల యాజమాన్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తీకుళ్ల శ్రీనివాసరెడ్డి, సీహెచ్.సత్యం గౌడ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు తెలుపుతూ శనివారం ఎంజీయూ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

బంద్‌కు మాల మహానాడు మద్దతు

సూర్యాపేట : బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ సంఘాలు శనివారం నిర్వహించబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు మాల మహానాడు రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు, న్యాయవాది తలమల్ల హస్సేన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెన్‌పహాడ్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా బంద్‌లో పాల్గొంటుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి పార్లమెంట్‌లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, గోపాల్‌దాస్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : ఈ నెల 18న నిర్వహించే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు కోరారు. శుక్రవారం తిరుమలగిరిలో బీసీ సంఘం నాయకుల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు కొత్తగట్టు మల్లయ్య, కొమ్మినేని సతీష్‌కుమార్, బత్తుల శ్రీనివాస్, రాము గౌడ్, రవీందర్, ప్రవీణ్, చంద్రమౌళి, దీన్‌దయాళ్, చేను శ్రీనివాస్, మధుచారి, కృష్ణమాచారి, సోమనారాయణ, సోమన్న, భిక్షం, రామ్మూర్తి, మురళి, ఉపేందర్ గౌడ్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి

మద్దిరాల : బీసీ బిల్లుపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాక అమృతమల్లు, నాయకులు చెవిటి నర్సింహ, పాలబిందెల శ్రీనివాస్, దండెంపల్లి ఉమేష్, కోడి లింగయ్య, ఏలేటి శ్యాంరెడ్డి, యాకయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్ : బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని వివిధ పార్టీల నాయకులు శుక్రవారం వేర్వేరుగా తెలిపారు. ఈ బంద్‌కు ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థల్లో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది వ్యాపార వర్గాలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగం సుధాకర్‌రెడ్డి, కందాల శంకర్‌రెడ్డి, తొట్ల ప్రభాకర్‌గౌడ్, సుంకిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, దరిపెల్లి వీరన్న, మేడిపల్లి అశోక్, బంటు బద్రి తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాం స్ఫూర్తితో ముందుకెళ్లాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



ప్రదర్శనల్లో ప్రతిభ కనబర్చిన వారిని అభినందిస్తున్న కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి (సూర్యాపేట) : దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం మాటలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ముందుకు సాగాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ సూచించారు. శుక్రవారం సూర్యాపేట కలెక్టరేట్‌లో జిల్లా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల శాఖలోని మహిళా సాధికారత ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ బాలికా దినోత్సవం-2025 కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. తాను సూర్యాపేటలో బాధ్యతలు స్వీకరించిన కొత్తలో అబార్షన్ చేయడం వల్ల ఒక మహిళ మృతిచెందడం తెలిసి బాధ కలిగిందన్నారు. ఆ రోజే మహిళల సమస్యలను పరిష్కరించేందుకు దృఢ సంకల్పంతో ముందుకెళ్లాలని నిర్ణయం తీసుకొని «బాలిక చైతన్యం» పేరిట ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీస్, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమ, విద్యాశాఖల ద్వారా నెలలో ఏదో ఒకరోజు కెరియర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భంలోనే ఆడ శిశువులను గుర్తించి భ్రూణ హత్యలు చేయడం చట్టరీత్యా నేరమని, అలాంటి స్కానింగ్ సెంటర్లపై పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. తాను పాఠశాలలు సందర్శించినప్పుడు ఆడపిల్లల నోటుబుక్స్ చాలా చక్కగా రాస్తున్నారని, ఇక్కడే వారి భవిష్యత్తు అర్థం అవుతుందని స్పష్టం చేశారు. అదనపు కలెక్టర్ కె సీతారామరావు మాట్లాడుతూ సమాజంలో ఎదుర్కొంటున్న లింగ వివక్ష సమస్యను మొగ్గ దశలోనే నిర్మూలించాలన్నారు. అంతకు ముందు కేజీబీవీ చివ్వెంల విద్యార్థులు నిర్వహించిన కళా ప్రదర్శనలు, వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. పోలీసు బృందం పాడిన పాటలు ఆలోచింపజేశాయి. కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు, సీడబ్ల్యూసీ చైర్మన్ రమణారావు, డీఎంహెచ్ఓ చంద్రశేఖర్, షీటీమ్స్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ నీలిమ, జీసీడీఓ పూలన్, మహిళా సాధికారత కోఆర్డినేటర్ చైతన్య పాల్గొన్నారు.



బాలికా దినోత్సవంలో విద్యార్థినుల ప్రదర్శన